ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 20-10-2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా త్రివిధ దళాల మధ్య అసాధారణ సమన్వయం వల్ల పాకిస్తాన్‌ను లొంగిపోయేలా చేసిందని ప్రధానమంత్రి అన్నారు.
2. దీపావళి, ఛత్ పండుగల నేపథ్యంలో ప్రయాణీకుల రద్దీ నియంత్రణకు అన్ని ప్రధాన రైల్వే స్టేషన్ లలో అవసరమైన ఏర్పాట్లు చేశామని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు.
3. బీహార్ శాసనసభ ఎన్నికల రెండో దశ నామినేషన్ దాఖలు ప్రక్రియ ఈ రోజుతో ముగుస్తుంది.
4. కేరళ, మాహేలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

------------------------

**REV. PM GOA**

ఆపరేషన్ సిందూర్ సందర్భంగా త్రివిధ దళాల మధ్య అసాధారణ సమన్వయం పాకిస్తాన్‌ను లొంగిపోయేలా చేసిందని ప్రధానమంత్రి అన్నారు. గోవా కార్వార్ తీరంలోని ఐఎన్ఎస్ విక్రాంత్‌లో నేవీ సిబ్బందితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీపావళిని జరుపుకుంటున్న సందర్భంగా ఈ విషయం చెప్పారు. ఐఎన్ఎస్ విక్రాంత్ ఆత్మనిర్భర్ భారత్, మేడ్ ఇన్ ఇండియాకు ఒక మహోన్నత చిహ్నంగా నిలిచిందని ప్రధానమంత్రి అన్నారు. ప్రభుత్వం ప్రతి ముప్పును ఒక సంస్కరణగా, ప్రతి సంస్కరణను పునరుత్తేజంగా తిరిగి దానిని ఒక విప్లవంగా మార్చగలిగామని ప్రధానమంత్రి చెప్పారు.

**S/B - PM MODI**

**NSD**

---------------------------

**PM- SWADESHI**

దేశ ప్రజలందరూ ఈ పండుగ సీజన్ లో స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. MyGovIndia సామాజిక మాధ్యమ పోస్ట్‌కు సమాధానంగా ప్రధానమంత్రి... భారతీయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని చెప్తూ, ఇది స్వదేశీ అని గర్వంగా చాటి చెప్పాలని ఉద్ఘాటించారు. ప్రజలు తాము కొనుగోలు చేసిన వాటిని సామాజిక మాధ్యమంలో పంచుకోవాలని, తద్వారా ఇతరులను ప్రేరేపించడంలో తోడ్పడాలని కూడా నరేంద్ర మోదీ కోరారు. స్వయం సమృద్ధి, ఆర్థిక సాధికారతను బలోపేతం చేస్తూ, స్థానిక పరిశ్రమలు, చేతివృత్తులవారిని ప్రోత్సహించేందుకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమం నేపథ్యంలో ప్రధానమంత్రి ఈ విజ్ఞప్తి చేశారు.

**NSD**

---------------------------

**PREZ AND VP- DIWALI WISH**

దీపావళి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. మన దేశంలో దీపావళి అత్యంత ప్రజాదరణ పొందిన పండుగలలో ఒకటని, ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని ద్రౌపది ముర్ము తన సందేశంలో పేర్కొన్నారు. ఈ పండుగ చీకటిపై - వెలుగు, అజ్ఞానంపై - జ్ఞానం, చెడుపై - మంచి సాధించిన విజయానికి ప్రతీక అని రాష్ట్రపతి అన్నారు. దీపావళిని సురక్షితంగా, బాధ్యతాయుతంగా, పర్యావరణహితంగా జరుపుకోవాలని కోరారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో ఆనందం, శాంతి, శ్రేయస్సును తీసుకురావాలని ద్రౌపది ముర్ము ప్రార్థించారు.

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ శుభాకాంక్షలు చెబుతూ.. దీపావళి చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి సంకేతమని, లక్ష్మీదేవి ప్రతి ఒక్కరికీ శాంతి, శ్రేయస్సు, మంచి ఆరోగ్యాన్ని అందించాలని ప్రార్థించారు.

కాంతులను వెదజల్లే దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో సామరస్యం, ఆనందం, శ్రేయస్సును వెలిగించాలని, దేశంలో సానుకూల పరిస్థితులు వెల్లివిరియాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షించారు.

**NSD**

--------------------------

**TELANGANA-DEEPAVALI**

తెలంగాణ రాష్ట్రంలో దీపావళి పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మనిర్భర భారత్ స్ఫూర్తితో, స్వదేశీ తయారీదారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు, స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేయాలని జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు.

**NSD**

--------------------------

**ASHWINI- ANAND VIHAR VISIT**

దీపావళి, ఛత్ పండుగల నేపథ్యంలో ప్రయాణీకుల రద్దీ నియంత్రణకు అన్ని ప్రధాన రైల్వే స్టేషన్ లలో అవసరమైన ఏర్పాట్లు చేశామని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. రైల్వే అధికారులతో కలిసి మంత్రి నిన్న ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రయాణికులతో సంభాషించి, ఏర్పాట్ల పట్ల వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. రైల్వే కార్యకలాపాలకు సంబంధించి తప్పుదారి పట్టించే వీడియోలను ప్రసారం చేయడం వల్ల, ప్రయాణీకుల్లో గందరగోళాన్ని సృష్టిస్తాయని, అందువల్ల వాటిని షేర్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సామాజిక మాధ్యమంలో రైల్వేల గురించి నకిలీ

వీడియోలను ప్రసారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అశ్విని వైష్ణవ్ తెలిపారు. ముంబై, పూణే, సూరత్, బెంగళూరు, సికింద్రాబాద్ స్టేషన్లలో కూడా పెద్ద సంఖ్యలో ప్రయాణికుల తాకిడి ఉన్నందున ఇలాంటి సౌకర్యాలను కల్పించామని మంత్రి తెలిపారు.

**S/B VAISHNAV**

**NSD**

---------------------------

**BIHAR POLLS**

బీహార్ శాసన సభకు రెండో దశ నామినేషన్ దాఖలు ఈ రోజుతో ముగుస్తుంది. మొత్తం 243 స్థానాలకు గాను 122 నియోజకవర్గాలకు వచ్చే నెల 11న ఈ దశలో ఎన్నికలు జరుగుతాయి. మొదటి దశ శాసన సభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణకు కూడా ఈ రోజే చివరి తేదీ. కాగా, మొదటి దశ ఎన్నికలు 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాలలో వచ్చే నెల 6వ తేదీన జరుగుతాయి. ఓట్ల లెక్కింపు వచ్చేనెల 14న జరుగుతుంది.

**NSD**

---------------------------

**REV. ECI-OBSERVERS**

బీహార్‌లో ఎన్నికల ప్రక్రియతో పాటు ఇతర రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగే ఉప ఎన్నికలను నిశితంగా పర్యవేక్షించాలని ఎన్నికల సంఘం కేంద్ర పరిశీలకులను కోరింది. జమ్మూ కాశ్మీర్‌లోని బుడ్గామ్, నగ్రోటా, రాజస్థాన్‌లోని అంటా, జార్ఖండ్‌లోని ఘట్సిలా, తెలంగాణలోని జూబ్లీ హిల్స్, పంజాబ్‌లోని తర్న్ తరణ్, మిజోరాంలోని డంపా, ఒడిశాలోని నువాపాడా నియోజక వర్గాలలో ఎన్నికలు పారదర్శకంగా, స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా చూడాలని పేర్కొంది. ఇప్పటికే పరిశీలకులు తమకు కేటాయించిన నియోజకవర్గాలను ఒకసారి సందర్శించారని కూడా ఎన్నికల సంఘం తెలిపింది.

**NSD**

--------------------------

## Chief of the Army Staff

ఎలాంటి  భద్రతా సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు భారత సైన్యం పూర్తి సంసిద్ధతతో ఉందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఉద్ఘాటించారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే దేశ సేవే ముఖ్యమనే సూత్రాని పాటించాలని అన్నారు. సెంట్రల్ సెక్టార్ లోని సరిహద్ద సైనిక శిబిరాలను జనరల్ ద్వివేది సందర్శించి సన్నద్ధతను సమీక్షించారు. ఈ సందర్భంగా మాజీ సైనికుద్యోగులు, స్థానికులతో సంభాషించి వారి సేవలను కొనియాడారు. సైనికులకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత ఎత్తులో గల పిథోరగఢ్ సమీప పోస్టుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.

**NSD**

--------------------------

## EARTHQUAKE- ASSAM

ఈరోజు ఉదయం అస్సాంలోని నల్బరిలో రిక్టర్ స్కేల్ పై 3.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ ఉదయం 5 గంటల 54 నిమిషాలకు వచ్చిన భూకంపం 13 కి.మీ లోతులో కేంద్రీకృతమైందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. అంతకుముందు, నిన్న ఉదయం కూడా అస్సాంలో 2.7 తీవ్రతతో భూకంపం సంభవించింది.

**NSD**

--------------------------

## WOMEN'S CRICKET

ICC మహిళల వన్డే ప్రపంచ కప్ లో భాగంగా ఈరోజు నవీ ముంబైలోని డాక్టర్ డి.వై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగే మ్యాచ్ లో శ్రీలంక - బంగ్లాదేశ్ జట్ల మధ్య పోటీ జరుగుతంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుంది. కాగా నిన్న జరిగిన మ్యాచ్ లో ఇంగ్లాండ్ భారత జట్టుపై 4 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 289

పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 284 పరుగులు మాత్రమే చేసింది.

**NSD**

---------------------------

**IMD-WEATHER**

ఈరోజు కేరళ, మాహేలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, దక్షిణ కర్ణాటక, లక్షద్వీప్, తమిళనాడు, పుదుచ్చేరి కారైకల్ ప్రాంతాలలో కూడా రానున్న 2-3 రోజుల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఒడిశా, కర్ణాటక, అండమాన్ నికోబార్ దీవులు, కేరళ, మాహే, లక్షద్వీప్‌లలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

---------------------------

**AYUSH OSTEOPOROSIS**

ఈరోజు ప్రపంచ ఆస్టియోపోరోసిస్ నివారణ దినాన్ని పాటిస్తున్నారు. ఆస్టియోపోరోసిస్‌ను నివారించేందుకు ఆయుర్వేదం, సమతుల్య పోషకాహారం, తేలికైన శారీరక వ్యాయామాన్ని అలవరచుకోవాలని దేశ పౌరులను, ముఖ్యంగా వృద్ధులు, రుతుక్రమం ఆగిపోయిన మహిళలను ఆయుష్ మంత్రిత్వ శాఖ కోరింది.

**NSD**

---------------------------

**KAH** **DP-I** **20-10-2025**

**REV. PM GOA**

The Prime Minister said that the extraordinary coordination among the three defence services together compelled Pakistan to surrender during

Operation Sindoor. The Prime Minister said this today, while celebrating Diwali with the Navy personnel at INS Vikrant off the coast of Goa and Karwar. Mr Modi said that INS Vikrant is a towering symbol of Aatmanirbhar Bharat and Made in India. The Prime Minister highlighted that the government has turned every risk into reform, every reform into resilience and every resilience into a revolution.

**BYTE-NARENDRA MODI**

**https://x.com/narendramodi/status/1980145982965985562**

**AKSHIT/1154**

**SHUKLA MP-I**

**20.10.2025**

**REV. ASHWINI- ANAND VIHAR VISIT**

Railway Minister Ashwini Vaishnaw along with Railway Officers visited Anand Vihar railway station late last night to take stock of arrangements made for passengers in view of Diwali and Chhath Festivals. During the visit, he also interacted with passengers and asked for their feedback about the arrangement.

In a social media post, Mr. Vaishnaw said that Delhi stations receive a large number of passengers on Diwali and Chhath, and railways has made extensive arrangements for their comfort. He added that the holding area and large number of ticket counters have made their travel easier.

The Minister said that Railway Ministry has made similar facilities at other stations of Mumbai, Pune, Surat, Bengaluru, Secunderabad, which receive a large number of passengers.

Mr Vaishnaw said, strict action has been initiated against those people who circulate fake videos on social media targeting railways. Railway Minister also appealed to people not to circulate fake videos as this creates confusion among passengers.

**SB- ASHWINI VAISHNAW**

**CB/RAHISUDDIEN/0707**

Prime Minister Narendra Modi has called upon citizens to ring in the festive season by buying Swadeshi products and celebrate the hard work of

140 crore Indians. Mr Modi also urged citizens to share on social media what they have bought during the festive season. Prime Minister said this will inspire others to also do the same. In reply to a post by MyGovIndia, Mr Modi emphasised the need to buy products made in India and proclaim - Garv Se Kaho Yeh Swadeshi Hai.

**<><><>**

Festival of lights Diwali is being celebrated across the country today with traditional fervour and gaiety. The festival, which marks the victory of good over evil, is celebrated by lighting up houses, temples and other public places. People also worship the Goddess of wealth Lakshmi on the occasion. Our correspondent takes a look at Diwali celebrations in the national capital Delhi:

**[V/C- PRIYA -DIWALI - 43 SECS]**

"Markets and streets in Delhi are decked out with vibrant flowers and lights. People have been decorating the entrance of their homes with colorful diyas and rangolis to welcome Maa Laxmi. To ensure a safe and secure festival for everyone, organizations, including the police, fire department, and hospitals, have put in place extensive security measures throughout the city. Security precautions have also been implemented at important places. Festive spirits are illuminating major markets, including Lajpat Nagar, Karol Bagh, Connaught Place, Chandni Chowk, INA, and Sarojini Nagar. Priya Mondal, Akashvani News, Delhi."

President Droupadi Murmu and Vice President C P Radhakrishnan and Prime Minister Narendra Modi have extended their greetings to the nation on the occasion of Diwali.

**<><><>**

Chief of the Army Staff, General Upendra Dwivedi has reaffirmed the Indian Army’s full preparedness to counter evolving security challenges, and invoking the core ethos of “Service Before Self.” General Dwivedi visited forward posts in the central sector to assess operational posture, motivate troops and strengthen civil - military linkages in strategically vital terrain. The Chief also interacted with veterans and local communities, acknowledging their sacrifices and extending warm Diwali greetings to all ranks and their families. During the visit, the Chief of the Army Staff reviewed formations deployed in high-altitude areas of Pithoragarh and adjacent forward posts.

**<><><>**

The filing of nominations for second phase of assembly elections in Bihar will end today. Out of a total 243 seats, 122 constituencies spread over 20 districts will go to polls in this phase on 11th of November.

Today is also last date for withdrawal of candidature for the first phase of Assembly elections. 121 constituencies spread over 18 districts will go to polls in the first phase on 6th November.

**<><><>**

**SHUKLA MP-I 20.10.2025**

**EARTHQUAKE- ASSAM**

An earthquake of magnitude 3.2 struck Nalbari, in Assam, at 05:54 AM today. According to National Centre for Seismology, the earthquake struck at a depth of 13 km.

Earlier, an earthquake of magnitude 2.7 on the Richter scale struck Assam on Saturday morning. The tremor hit the Cachar district at a depth of 10 km.

**SANYUKTA/ANI/0740**

**SHUKLA:: AARTI MP-I 20.10.2025**

**TELANGANA-DEEPAVALI**

The spirit of Deepavali has completely taken over Hyderabad with a day before the festival of lights, the city’s old and new bazaars and shopping centres were bustling with hectic activity. Heavy rush was witnessed at sweet shops, gifting outlets, flower markets, jewellery stores, malls and wholesale cracker stores.

Almost all the commercial establishments, individual houses, apartments and offices in nook and corner of Hyderabad have been lit up by colourful lights, welcoming the festive spirit of Diwali.

Meanwhile, greeting the people of Telangana, Governor Jishnu Dev Verma appealed to them to buy the local products to celebrate this festival so as to bring new light into the lives of the indigenous manufacturers in the true spirit of Atma Nirbhar Bharat.

**MS Lakshmi, Hyderabad, mail/0554**

**SHUKLA** **MP-I**
**20-10-2025**

**PM-DIWALI**

Prime Minister Narendra Modi has extended greetings to countrymen on the occasion of Diwali. In a social media post, Mr. Modi wished that this festival of lights illuminate the lives of every citizen with harmony, happiness, and prosperity. The Prime Minister prayed that the spirit of positivity prevail all around the nation.

**PRIYA/0626**.

**SHUKLA** **MP-I**
**20.10.2025**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall in parts of Kerala and Mahe today. Places over Andaman and Nicobar Islands, Andhra Pradesh, Coastal and South Interior Karnataka, Lakshadweep, Tamil Nadu, Puducherry and Karaikal are also expected to receive moderate to heavy rainfall during the next 2-3 days. The weather agency further predicted thunderstorms and lightning conditions today in parts of Odisha, South Interior Karnataka, Andaman and Nicobar Islands, Kerala, Mahe, and Lakshadweep.

**WOMEN'S CRICKET**

In cricket, Sri Lanka will face Bangladesh in ICC Womens World Cup at the Dr DY Patil Sports Academy, Navi Mumbai today.

England defeated India by four runs in Indore last night. Chasing a target of 289 runs set by England, India managed to score only 284 for six in 50 overs. Smriti Mandhana’s 88, along with Harmanpreet Kaur’s 70 and Deepti Sharma’s fifty kept the hosts in contention.